ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 204 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 31- 10 - 2024 వెల - 2
Digital Edition

అయోధ్యలో కన్నుల పండువగా దీపోత్సవం

గిన్నీస్ రికార్డు లక్ష్యంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలు ఏర్పాటు

ప్రదర్శనలు నిర్వహించిన ఆరు దేశాలకు చెందిన కళాకారులు

ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం

25 లక్షల పైగా దీపాలతో గిన్నిస్ రికార్డు

లక్నో పల్లె వెలుగు న్యూస్

బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తు్ను 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది.

-మిగతా2లో



టీటీడీ బోర్డు చైర్మన్‌గా బీఆర్ నాయుడు..

టీటీడీ పాలకమండలి చైర్మన్ గా బీఆర్ నాయుడు

తెలంగాణ నుండి ఐదుగురికి అవకాశం

కర్నాటక నుంచి ముగ్గురికి అవకాశం

తమిళనాడు నుంచి ఇద్దరికి అవకాశం

మొత్తం 24 మంది సభ్యులతో పాలకమండలి నియామకం జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

టీటీడీ బోర్డు సభ్యులు..

జ్యోతుల నెహ్రూ
వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
ఎంఎస్ రాజు
పనబాక లక్ష్మి
నర్సిరెడ్డిజి
సాంబశివరావు
సదాశివరావు నన్నపనేని
కృష్ణమూర్తిజి
కోటేశ్వరరావుజి
మల్లెల రాజశేఖర్ గౌడ్
జంగా కృష్ణమూర్తి
ఆర్ ఎన్ దర్శన్
జస్టిస్ హెచ్ ఎల్ దత్
శాంతారాం
పి.రామ్మూర్తి
సురభ్ హెచ్ బోరా
తమ్మిశెట్టి జానకీదేవి
బూనుగునూరు మహేందర్ రెడ్డి
అనుగోలు రంగశ్రీ
బూరగపు ఆనంద్ సాయి
సుచిత్ర ఎల్లా
నరేశ్ కుమార్
డా.ఆదిత్ దేశాయ్

-మిగతా2లో

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష షెడ్యూల్ విడుదల



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసింది. 2025 జనవరి 5న 13 ఉమ్మడి జిల్లాల్లో గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్షను రెండు సెషన్లలో నిర్వహిం చనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు లక్ష మంది ఈ పరీక్షను రాసే అవకా శం ఉంది. ఏపీలో డీఎస్సీతో పాటు ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదీని ఖరారు చేశారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్ చూడొచ్చు. మరోవైపు ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను త్వం౯లో జారీ చేయాలని నిర్ణయం తీసుకున్న విష యం తెలిసిందే. ఏపీలో 16,347 పోస్టు లతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అలా గే, ఏపీ టెట్ జులై 2024 ఫైనల్ కీను ఇవాళ విడుదల చేశారు. నవంబర్ 2న ఫలితాలను ప్రకటిస్తారు.

విచారణలో పోలీసులు అడిగిన వాటికి సమాధానం చెప్పా: రాజ్ పాకాల

పోలీసుల విచారణకు సహకరించానన్న రాజ్ పాకాల

మా ఇంట్లో పార్టీ చేసుకున్నామన్న కేటీఆర్ బావమరిది

పోలీసుల వైఖరి వల్ల తమ కుటుంబం చాలా డిస్టర్బ్ అయిందన్న రాజ్ పాకాల

2లో

విచారణలో పోలీసులు
అడిగిన వాటికి సమాధానం చెప్పా

చంద్రబాబును కలిసిన యోగా గురువు బాబా రామ్‌దేవ్

అమరావతిలో చంద్రబాబును కలిసిన రామ్‌దేవ్

ఏపీలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుపై చర్చ

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు సీఎం వెల్లడి

2లో

MAKE ANDHRA PRADESH
చంద్రబాబును కలిసిన
యోగా గురువు బాబా రామ్‌దేవ్

రాజధాని అమరావతి, డిజైన్లపై మంత్రి నారాయణ ప్రకటన

అమరావతి డిజైన్లలో ఎలాంటి మార్పు ఉండదన్న మంత్రి

రాజధాని నిర్మాణంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగిస్తామని వెల్లడి

పాత టెండర్ల గడువు ముగిసినందున కొత్త టెండర్లు పిలుస్తామన్న మంత్రి

2లో

రాజధాని అమరావతి, డిజై

దీపావళి శుభాకాంక్షలు

హజ్ యాత్ర అడ్వాన్స్ డిపాజిట్ గడువు పెంపు

నవంబర్ 11 కు చివరి గడువు పొడిగింపు

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్



అమరావతి అక్టోబర్ 30(రిపబ్లిక్ న్యూస్): దేశవ్యాప్తంగా హజ్ -2025 యాత్ర అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి చివరి తేదీని కేంద్ర హజ్ కమిటీ పొడిగింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హజ్-2024లో తాత్కాలికంగా ఎంపిక చేయబడిన యాత్రికుల అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని రూ.1,30,300/- 21.10.2024 నాటి సర్క్యులర్ నెం.10 ప్రకారం 31.10.2024లోపు జమ చేయాల్సి ఉందన్నారు. అయితే అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని డిపాజిట్ చేసే తేదీని మరింత పొడిగించమని దేశంలోని వివిధ రాష్ట్ర హజ్ కమిటీలు, వివిధ సంస్థలు మరియు వ్యక్తుల నుండి అభ్యర్థనలు కేంద్ర హజ్ కమిటీకి వెళ్లాయని తెలిపారు. కేంద్ర హజ్ కమిటీకి వచ్చిన వివిధ అభ్యర్థనలను దృష్టిలో పెట్టుకొని అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి చివరి తేదీగా నవంబర్ 11వ తేదీ (11.11.2024 23:59 గంటల) వరకు పొడిగించబడి నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత, తాత్కాలికంగా ఎంపిక చేయబడిన యాత్రికులు ఈ క్రింది పత్రాలను సంబంధిత రాష్ట్ర హజ్ కమిటీలకు 14.11.2024న లేదా అంతకు ముందు సమర్పించాలని తెలిపారు.

1) హజ్ దరఖాస్తు ఫారం (%నూఖీ)
%2) డిక్లరేషన్ %ంు% అండర్‌టేకింగ్
3) పే-ఇన్-స్లిప్/ఆన్‌లైన్ రసీదు కాపీ
4) మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్ ప్రకారం అంటే %ష్ట్రుయిఎశీఎఎళ్‌వవ.స్త్రశీఙ.అఅ)
%5) ఇంటర్నేషనల్ మెషిన్-రీడబుల్ పాస్‌పోర్ట్ స్వయం ధ్రువీకృత కాపీలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

యాత్రికులు అడ్వాన్స్ హజ్ మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి , సంబంధిత రాష్ట్ర హజ్ కమిటీలో పత్రాలను సమర్పించడానికి నిర్దేశించిన చివరి తేదీకి ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని తెలిపారు.లేని పక్షంలో వారి హజ్ సీటు రద్దుచేయబడుతుందని, తదుపరి పొడిగింపులు మంజూరు చేయబడవని కేంద్ర హజ్ కమిటీ స్పష్టం చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన పోలీస్ అధికారులు

నంద్యాల క్రైం, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): పట్టణం నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆర్మ్డ్ రిజర్వ్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం విధినిర్వహణలో మరణించిన పోలీసు అమరవీరులకి నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది క్యాండిల్స్ ను చేతపట్టుకొని శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ ముందుకు సాగింది.ర్యాలీ ప్రారంభం నుండి గాంధీ చౌక్ చేరేంతవరకు భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో మారుమ్రోగింది. అనంతరం ర్యాలీ గాంధీ చౌక్ చేరిన తర్వాత నంద్యాల జిల్లాలో అమరవీరులైన పోలీసులకు నివాళులు అర్పిస్తూ పోలీసు ఆమర వీరులకు జోహార్ అంటూ నినాదాలతో గాంధీచౌక్ మారుమొగింది. అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేందుకు నిరంతరం పోలీసులు శ్రమిస్తుఉంటారని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో, మరియు ఆత్మకూరు పట్టణంలో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసి, 25 మద్యం బాటిల్లను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు:-ఎస్.కిషోర్ కుమార్ (ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ)

పాములపాడు అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):-ఈ రోజు నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ యస్.రవి కుమార్ ఆదేశాల మేరకు

ఆత్మకూరు డివిజన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సిఐ-ఎస్.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్-పి.జగదీష్, వారి సిబ్బంధి యం.రామ చంద్రుడు, పి.బాదుల్లా, టీ.కృష్ణుడు, యన్.సత్యనారాయణ రాజు, కే.తిక్కయ్య,లతో కలిసి సెర్చింగ్ చేస్తుండగా

పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో మరియు ఆత్మకూరు పట్టణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వేరు,వేరు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి దగ్గరనుండి 25 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేయడమైనది అన్నారు.

అయోధ్యలో కన్నులపండువగా దీపోత్సవం..

అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. మయన్మార్, నేపాల్, మలేషియా, కంబోడియా, థాయ్‌లాండ్, ఇండోనిషా, భారతీయ కళా ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అయోధ్య వెలిగిపోతోంది..

రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించడని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమైనందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. "ఈరోజు మన కాశీ వెలిగిపోతోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోంది" అని గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో కలిసి టూరిజం యాప్‌ను, అయోధ్య మేయర్ రాసిన ఒక పుస్తకాన్ని యోగి ఆదిత్యనాథ్ విడుదల చేశారు.

iStock
Credit: Sumit Saraswat
1182459159

ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు "ఎస్సీ వర్గీకరణ" అమలు చేయాలి.

16న మందకృష్ణ మాదిగ కర్నూల్ జిల్లా పర్యటన.

తాలూకా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ప్రేమ్ రాజ్ మాదిగ, కో కన్వీనర్ ప్రసాద్ మాదిగ.

OTE 8 PRO
CAMERA

నందికొట్కూరు, అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్) మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ మాదిగ ఉప కులాలల ప్రజలు తమ భవిష్యత్తుకు న్యాయస్థానం ఇచ్చిన గొప్ప తీర్పుని అలాంటి తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని, సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేసి నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ తాలూకా కన్వీనర్ ప్రేమ్ రాజు మాదిగ, కో కన్వీనర్ ప్రసాద్ మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, అధ్యక్షతన తాలూకా కన్వీనర్ ప్రేమ్ రాజు మాదిగ, కోకన్వీనర్ ప్రసాద్ మాదిగల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు ప్రేమ్ రాజు మాదిగ, ప్రసాద్ మాదిగ,విజ్జి మాదిగలు మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీలలో మాదిగ మాదిగ ఉప కులాలు ఎంతో ఆర్థిక వెనుకబాటుతనానికి గురై ప్రభుత్వ పరంగా ఎన్నో అవకాశాలను కోల్పోయినటువంటి పరిస్థితులు అనేకంగా ఉన్నాయన్నారు. జాతి ప్రజలు అట్టడుగు స్థాయిలో అన్ని అవకాశాలు కోల్పోతున్న సందర్భంలో ఎస్సీలలో ఉమ్మడి ఎస్సీ వర్గీకరణలో మాదిగ మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ జాతి ప్రజల భవిష్యత్తు కోసం యుద్ధంలో సైనికుడు వలె పోరు చేసిన గొప్ప నేత సామాజిక ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన చేసిన ఉద్యమ పోరాటమే నేడు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేలా వారి నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మరో భవిష్యత్ ఉద్యమ కార్యచరణకై అక్టోబర్ 16వ తేదీన మందకృష్ణ మాదిగ కర్నూలు జిల్లాకు రావడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ పట్ల ఆయనకున్న నిబద్ధతను వారు కొనియాడారు. ఆనాడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎంతోమంది మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు మేలు జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. నేను కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి విద్య వైద్య ఉద్యోగ రంగాలలో తమ జాతి ప్రజలు నష్టపోకుండా ఉద్యోగాల నోటిఫికేషన్ వెలుపడక ముందే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటించే మందకృష్ణ మాదిగ పర్యటనను ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బోల్లెద్దుల విక్రమ్ తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడివప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

సంగపేటలో జరిగిన దొంగతనము కేసులో ముద్దాయి అరెస్టు

ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి

నంద్యాల క్రైం, అక్టోబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి సంగపేటవీధిలో దొంగతనము కేసులో, బుధవారం ముద్దాయి అయిన శివ దుర్గ అను అతనిని నంద్యాల టౌన్ భీమవరము రోడ్డులో ఉన్న ఈద్గా సమీపములో అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు %=ం% 1,80,000 విలువ చేసే సొత్తు బంగారు నల్లపూసల దండ - 01 (సుమారు 29.70 గ్రాముల బరువు కలది). 2) బంగారు గాజులు-02(సుమారు 22.00 గ్రాములు బరువు కలవి) వెండితో తయారు చేసిన వస్తువులు అయిన వెండి కుంకుమ బరిణేలు -6 (సుమారు 92 గ్రాముల బరువు కలవి), 2) వెండి చెంబు-01 (సుమారు 103.600 గ్రాములు బరువు కలది), 3) వెండి గ్లాస్-01 (సుమారు 43 గ్రాములు బరువు కలది), 4) వెండి దీపపు ప్రమిదలు-02 (సుమారు 21.50 గ్రాములు బరువు కలవి), 5) వెండి గిన్నె-01(సుమారు 40.700 గ్రాములు బరువు కలది), 6)వెండి ప్లేట్-01(సుమారు 51.00 గ్రాములు బరువు కలది) వాటిని రికవరి చేయడమైనది. ఈ కేసును నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆధ్వర్యములో నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సురేష చేదించడం జరిగింది.

టీటీడీ బోర్డు చైర్మన్‌గా బీఆర్ నాయుడు..

టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) పాలకమండలి చైర్మన్ గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో పాలక మండలి ఏర్పాటైంది. ఈ మేరకు పాలకమండలి నియామకం జీవోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. టీటీడీ నూతన పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి సభ్యులుగా అవకాశం దక్కింది.

టీటీడీ బోర్డు విషయంలో సీఎం చంద్రబాబు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించారు. సచ్ఛీలురు, హిందూ సమాజం పట్ల నమ్మకంగా పని చేస్తున్నారో, హిందువుల మనోభావాలకు అనుగుణంగా ఉంటారో వారిని మాత్రమే ఎంపిక చేయాలని మొదటి నుంచి చంద్రబాబు భావించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మీడియా అధిపతి అయిన బీఆర్ నాయుడిని టీటీడీ చైర్మన్ గా నియమించినట్లు సమాచారం. అదే విధంగా ఎమ్మెల్యేలను కూడా పాలక మండలి సభ్యులుగా చేయడం ఆనవాయితీగా ఉంది.

జ్యోతుల నెహ్రూ సీనియర్ ఎమ్మెల్యే..
ప్రశాంతి రెడ్డి.. వైసీపీ ప్రభుత్వంలో కూడా టీటీడీ బోర్డు మెంబర్ గా చేశారు
ఎంఎస్ రాజు.. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే..
టీడీపీకి చెందిన వారిలో పనబాక లక్ష్మి మాజీ కేంద్ర మంత్రి..
తెలంగాణకు చెందిన టీడీపీ నేత నన్నూరి నర్సిరెడ్డి..
టీడీపీకి చెందిన సాంబశివరావు
మల్లెల రాజశేఖర్ గౌడ్ నంద్యాలకు చెందిన టీడీపీ నేత
జంగా కృష్ణమూర్తి-గుంటూరుకు చెందిన టీడీపీ నేత
జానకీదేవి-మంగళగిరికి చెందిన టీడీపీ నేత

విచారణలో పోలీసులు అడిగిన వాటికి సమాధానం చెప్పా: రాజ్ పాకాల

బీఎన్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం పోలీసులు రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు. అతని మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు. ఈరోజు సుదీర్ఘంగా విచారించారు.

పోలీసుల విచారణ అనంతరం రాజ్ పాకాలను మీడియా పలకరించింది. విచారణకు సహకరించానని తెలిపాడు. ఫాంహౌస్‌లో జరిగింది కేవలం ఫ్యామిలీ పార్టీ మాత్రమే అన్నాడు. మా ఇంట్లో మేం ఫ్యామిలీ పార్టీ చేసుకోకూడదా? అన్నాడు. పోలీసుల వైఖరి వల్ల తమ కుటుంబం చాలా డిస్టర్బ్ అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విజయ్ మద్దూరి పోలీసుల వద్ద తమకు వ్యతిరేకంగా ఎలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదని వెల్లడించారు. అయినా అక్కడకు వచ్చిన వారిలో ఎవరో ఒకరికి డ్రగ్ పాజిటివ్ వస్తే తనకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కావాలనే ఈ అంశాన్ని పెద్దదిగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.

రాజ్ పాకాల విచారణ పూర్తయిందని నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు దశలో ఉందన్నారు. అవసరమైతే రాజ్ పాకాలను మరోసారి విచారణకు పిలుస్తామన్నారు. మరోవైపు, తాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, విచారణకు హాజరు కాలేనని విజయ్ మద్దూరి పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు ఆయన తన లాయర్ల ద్వారా పోలీసులకు సమాచారం పంపించాడు.

రాజధాని అమరావతి, డిజైన్లపై మంత్రి నారాయణ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి డిజైన్లపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. డిజైన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... రాజధాని నిర్మాణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడతామన్నారు. రాజధాని అభివృద్ధి పనుల కోసం వచ్చే నెల 15 నుంచి డిసెంబర్ 31 లోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.

పాత టెండర్ల గడువు ముగిసినందున న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు కొత్త టెండర్లు పిలుస్తున్నట్లు చెప్పారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో వచ్చే జనవరి నుంచి రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపేది లేదన్నారు. ఐదేళ్లలో ప్రజల ఆదాయం రెట్టింపు కావాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.

'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ, మొదటి విడతకు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్ధిదారులకు కల్పించింది.

గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ. 25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ. 2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మకూరు నుండి వేంపెంట మీదుగా నంద్యాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన గ్రామ ప్రజలు, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

పాములపాడు అక్టోబర్-30 (రిపబ్లిక్ న్యూస్):- నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండల పరిధిలోని, వేంపెంట గ్రామ ప్రజలకు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఆత్మకూరు డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పిస్తూ ఆత్మకూరు నుంచి కరివెన , బానుముక్కల , వేంపెంట మీదుగా గుంతకందల , వెలుగోడు , బండి ఆత్మకూరు , నంద్యాలకు , ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ ఆత్మకూరు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి వారి కార్యాలయం వారి అందించిన

నంద్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం సెక్రటరీ ఎన్.చిన్న నాగన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా , నందికొట్కూరు నియోజవర్గం , పాములపాడు మండలంలోని , వేంపెంట గ్రామ ప్రజలకు ప్రయాణ సౌకర్యార్థం కోసం ప్రతిరోజు ఆత్మకూరు డిపో నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులను భానుముక్కల , బానకచర్ల , వేంపెంట , గుంతకందల , వెలుగోడు బండి ఆత్మకూరు గ్రామాల మీదుగా నంద్యాలకు నడపాలని కోరుతూ

ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఆత్మకూరు డిపో మేనేజర్ వారి కార్యాలయం నందు వినతి పత్రాన్ని వేంపెంట గ్రామల ప్రజల తరపున విన్నవించమన్నారు.


వేంపెంట
ఆత్మకూరు నుంచి వేంపెంట మీదగా నంద్యాలకు సర్వీసు నడపాలని కోరుతున్న వేంపెంట గ్రామ ప్రజలు

కొత్త బ్రిడ్జి10. సంవత్సరములు అయిన పూర్తికాని వైనం

సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన

పాత బ్రిడ్జి శిధిలావస్థ.

నంద్యాల అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):

పట్టణ శివారు ప్రాంతంలో కుందు .మద్దిలేరు. వాగు పై 100 సంవత్సరముల బ్రిడ్జి శిధిలావస్థకు చేరిన పట్టించుకోని అధికారులు

ప్రక్కన 10 సంవత్సరాల నాడు మొదలుపెట్టి ఇప్పటికీ పూర్తికాని బ్రిడ్జి. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతాన్ని సిపిఐ పట్టణ సమితి బృందం పరిశీలించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు

అనంతరం మాట్లాడుతూ కుందు .మద్దిలేరు వాగుపై గత 100 సంవత్సరముల నాడు నిర్మించిన వంతెన నేడు శిథిలావస్థకు చేరి ఎప్పుడు పడిపోతుందో తెలియడం లేదు .వంతెనపై ఒక అడుగు లోతు గుంతలు ఉన్నవి .40, 50 టన్నుల లారీలు టిప్పర్లు తిరుగుతూ ఉంటాయి. శనివారం వచ్చిందంటే రాణి మహారాణి దగ్గర జరిగే జీవాల సంత వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగి ఈద్గా దగ్గరకి ట్రాఫిక్ చేరుకోవడం జరుగుతుంది. ఆ భారం కూడా వంతెన పై పడుతుంది .అదేవిధంగా . ఎస్ ఆర్ బి సి ,టిడ్కో గృహాలకు, నందమూరి నగర్, వైయస్సార్ నగర్. పులిమద్ది. రాయమార్పూర్. మునగాల. పోలూరు. మీదుగా వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అది ప్రమాదంగా మారిందని ప్రక్కన కొత్త బ్రిడ్జి 10 సంవత్సరముల నాడు టిడిపి ప్రభుత్వంలో మొదలుపెట్టి 70 శాతం పూర్తి అయినది ఆ ప్రభుత్వము పోయి వైఎస్ఆర్పి ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన కూడా బ్రిడ్జి పూర్తి కాలేదు. మరలా ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. రెండు నెలల క్రితం మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ వచ్చి ఆ బ్రిడ్జిని పరిశీలించడం కూడా జరిగింది .కానీ ఇంతవరకు పని మొదలు పెట్టలేదు ఇప్పటికైనా కొత్త వంతెనను పూర్తి చేయలేని ఎడల పాత వంతెన ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. ఏదైనా జరగడానికి జరిగితే అందుకు ప్రజాప్రతినిధులు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు

ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్నా. సభ్యులు కళ్యాణ్. జోసఫ్. చిన్న. వెంకటేశ్వర్లు. రాజు. మా భాష. తదితరులు పాల్గొన్నారు

మహిళలకు ఉచిత బస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

టి.షాజహాన్ బేగం(నందికొట్కూరు నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు).

జూపాడుబంగ్లా అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):- నందికొట్కూరు నియోజవర్గంలోని, జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉత్తర్వుల మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలు చేయాలని మహిళలతో ఆర్టీసీ బస్సుల ముందు ప్ల కార్డులతో డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్ల ముందర ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు నాలుగు ఉన్నాయని గొప్పగా చెప్పారు కానీ, ఇంతవరకు ఒక్క పథకం కూడా మహిళలకు అందలేదన్నారు. ఆ పథకాలలో మహిళలు ఎంతగానో ఆసక్తికరంగా చూస్తున్న పథకం ఉచిత బస్సు పథకం అని అన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలతో ఆమె మీకు ముందుగా ప్రభుత్వం నుండి ఏ పథకం కావాలని కోరుకుంటున్నారని అడగడం జరిగింది. వారందరూ కూడా ముందుగా మాకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని చెప్పారు.

అందుకు నందికొట్కూరు నియోజకవర్గంలో బస్సులో మహిళలతో మాట్లాడుతూ ఫ్రీ బస్సును వెంటనే అమలు చేయకపోతే మన మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమలు చేసేవరకు మహిళలతో పోరాడుతామని వాగ్దానం చేశారు. తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్ల కార్డులతో కేజీ రోడ్డుపై బస్సుల ముందు నినాదాలు చేస్తూ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని సమానంగా చూసే పార్టీ అని, ప్రజల కోసం ప్రాణత్యాగాలు జరిగిన కూడా, వెనుకాడని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీలో గొప్ప గొప్ప నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, నీలం సంజీవరెడ్డి వంటి వారు పుట్టారని

చెప్పారు. రాణి రుద్రమ దేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, బేగం హజరత్ మహల్, రజియా సుల్తానా, చాకలి ఐలమ్మ లు చరిత్ర సృష్టించారని, వారు కూడా మా మహిళా జాతి నుండే వచ్చారని వారిని దృష్టిలో ఉంచుకుని మహిళలకు వెంటనే ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేము తెలుగుదేశం పార్టీని విమర్శించడం లేదని ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీలను అడుగుతున్నామని, కొత్తవి ఏవి ఆశించి అడగడం లేదని మహిళలు తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మరియు కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు షబానా, సుబ్బమ్మ, దేవమ్మ, ఈరమ్మ, వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

న్యూక్లియర్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు.

నంద్యాల, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ ::

స్థానిక పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మురళీధర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు . ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. 2024 లో జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా స్నేహలత రెడ్డి, తస్నీమ్, కార్తీక , అలీనా కాటూన్ , 465 /470మార్కులు జూనియర్ బైపీసీ విభాగంలో మహీన్ 435/440 మార్కులు జూనియర్ సీఈసీ విభాగంలో సాదియా సుల్తానా 480/500 మార్కులు సాధించారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినటువంటి సంస్థ న్యూక్లియస్ జూనియర్ కళాశాల గా పేర్కొన్నారు. అనంతరం మిగతా టాపర్స్ ని కూడా అభినందించారు. కళాశాల డైరెక్టర్ ఎన్. వి. వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన, బోధ నేతర సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సలహాదారుడు ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు ఏర్పరచుకుంటారని ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల

కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో జీ. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, శత సన్మాన గ్రహీత కొప్పుల ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సంబరాలు, అంబరాన్ని అంటాయి.

కొనిదేడు గ్రామసభకు 124 దరఖాస్తులు

పాణ్యం (రిపబ్లిక్ న్యూస్): మండలంలో భూరి సర్వే జరిగిన అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు ఉన్నటువంటి సర్వే సమస్యలను, పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కొనిదేడు గ్రామంలో గ్రామ రెవెన్యూ సభను నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమకున్న సమస్యలను దరఖాస్తు రూపంలో రాసి వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను కూడా జతచేసి అధికారులకు అందజేయాలని తెలిపారు. గ్రామ సభలో ఇనాము భూములుగా మార్చారని, భూ సహజ విస్తీర్ణ కొలతలలో తేడా ఉందని ,ఈ రీ సర్వేలో జరిగిన పొరపాట్లను గతంలో కాకుండా ప్రస్తుతం జరిగిన అంశాలను కూడా తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారని అందుకు సంబంధించి 124 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తులను గ్రామస్థాయి అధికారులతో పూర్తిగా పరిశీలించి రైతులతో సంప్రదించి రెండు వారాల్లో సమస్యలు పరిష్కరిస్తామని కూడా ఆయన తెలిపారు. అలాగే ఎస్ఆర్బిసి ఆయకట్టుకు సంబంధించి వ్యవసాయం కోసం సాగునీటిని ఉపయోగిస్తున్న రైతులందరూ ఓటర్ జాబితాలో ఉండేలా చూసుకోవాలని అందుకు సంబంధించిన అధికారులను సంప్రదించి గతంలో ఉన్న ఓటర్ జాబితాలోని పొరపాట్లను గుర్తించి తమ అభ్యంతరాలను తెలియపరచాలని కూడా తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, సర్పంచ్ సువర్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగమణి,

ఆయా గ్రామాల నుంచి వచ్చిన విఆర్వోలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగత్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం..

ఆళ్లగడ్డ అక్టోబర్ 30 రిపబ్లిక్ న్యూస్ జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేసిన మతోన్మాది నరసింహానంద్ సరస్వతిపై చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వలి బుధవారం ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ సెక్యులర్ దేశమైన భారత దేశంలో మతోన్మాదులకు తావు లేదన్నారు.

ALLAGADDA SUB DIVISION

పదవి విరమణ చేసిన డిపో మేనేజర్ కి ఘనంగా సన్మానం..

ఆళ్లగడ్డ అక్టోబర్ 30 రిపబ్లిక్ న్యూస్

ఏపీఎస్ఆర్టీసీ ఆళ్లగడ్డ డిపో మేనేజర్ గా ఏడు సంవత్సరాలు పాటు విశిష్ట సేవలు అందించి బుధవారం పదవి విరమణ చేసిన %ఐవీ% రాజశేఖర్ రెడ్డిని కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రస్థానంలో తనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన కార్మిక సోదరులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో సెక్రటరీ రాజశేఖర్, ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ దానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

UDISE CODE:28213100508
ESTABLISHED:1996
A.P.T.W.RESIDENTIAL SCHOOL (P.T.G-CHENCHU GIRLS)
Affiliated to CBSE Board
CBSE Affiliation Code : 120991
SCHOOL CODE : 59110
MAHANANDI AT BALAPANUR Opp: R.G.M. Eng. College, PANYAM (Md). NANDYAL (DIST). PIN- 518112

పాణ్యం (రిపబ్లిక్ న్యూస్): పాఠశాల క్రీడలు జిల్లాస్థాయిలో జరిగిన స్పోర్ట్స్ , గేమ్స్ నందు రాష్ట్రస్థాయి పోటీలకి సెలెక్టు అయిన విద్యార్థులను ప్రిన్సిపల్ మేరీ సలోమి బుధవారం పాఠశాలలో అభినందించారు. జిల్లాస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం గొప్ప విశేషం అన్నారు. అందులోచెస్ ఆర్. పూజ 10వ తరగతి, అండర్-17 విభాగంలో కబడ్డీ- జి.గంగోత్రి 10వ తరగతి, అండర్ -19 విభాగంలో కె. గీత -10 వ తరగతి, హాకి అండర్-17 విభాగం లో ఎమ్. రేణుక 9వ తరగతి, హాకి, అండర్-17 విభాగంలో ఎన్. దుర్గా ప్రణీతా బాయి 9వ తరగతి ,హాకి, అండర్-14 విభాగంలో - ఐ. అన్నపూర్ణ 8వ తరగతి, హాకి అండర్- 14 విభాగంలో - ఎమ్. చంద్రకళ -8వ తరగతి, వాలీబాల్, గెలుపొంది స్టేట్ కు సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మేరి సలోమి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి .%ఎ%. శ్రీ లక్ష్మీ ,ఎంపికైన విద్యార్థినులను , పాఠశాల పీ డి. పద్మావతి, పి ఈ టి సీతా బాయి, హాకీ కోచ్ అశోక్ లను ఈ సందర్భంగా అభినందించారు.

వేంపెంటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్న పండ్ల తోటలను సందర్శించిన సిసి-ఎం.నాగన్న

Powered by Note

పాములపాడు అక్టోబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):-పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో యూనిట్ వివో ఆర్ వై ఎస్ ఎస్- ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్న పెరటి తోటలను పాములపాడు మండల మహిళ సమైక్య(వెలుగు) సిసి-ఎం.నాగన్న సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద, పెద్ద పురుగుల నివారణ కోసం ఇంటిదగ్గర సంఘం మహిళలతో, సామూహికంగా తయారు చేసిన బ్రహ్మాస్త్రం బాటిల్ లు ఐసిఆర్ పి ఎన్ఎస్- అలిమ సుల్తానా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో డ్వాక్రా సంఘం మహిళలకు పెరటి తోటలు వేసుకోమని చెప్పి, 11 రకాల విత్తనాల ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ చక్రవర్తి నాయక్, విలేజ్ బుక్ కీపర్ చెన్నయ్య, మూల వెంకటేశులు, సయ్యద్ బాషా, సంఘం మహిళలు సుభద్రమ్మ, లక్ష్మీదేవి, శేషమ్మ,రసూల్ బి, తదితరులు పాల్గొనడం జరిగింది.

అహోబిలంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి పూజలు..

A.P.S.R.T.C BUS SHELTER

ఆళ్లగడ్డ అక్టోబర్ 30 రిపబ్లిక్ న్యూస్ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని బుధవారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సతీమణి ఉషా నాయుడు సందర్శించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని, శ్రీ చెంచులక్ష్మి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. వేద పండితులు వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆమె రాక సందర్భంగా రూరల్ ఎస్సై హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఆళ్లగడ్డలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు..

ఆళ్లగడ్డ అక్టోబర్ 30 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాష్ట్రీయ వక్తా దివస్,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యత సమగ్రతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రను కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధారాణి వైస్ ప్రిన్సిపాల్ డా.గంగన్న కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక గాంధీ విగ్రహం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

కర్నూలు, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ :: ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు..

చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వీయ సత్ప్రవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ అవినీతిని అంతమొందించే ప్రక్రియ స్వీయ సత్ప్రవర్తన ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉద్ఘాటించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, విజిలెన్స్ ఇంచార్జ్ డిఎస్పి కృష్ణారెడ్డి, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వారంలో భాగంగా ఈ సంవత్సరం అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత, సంస్కృతి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని... ఈ మూడు పదాలలో ఎంతో అంతర్లీనత దాగి ఉందని పౌరులలో స్వీయ సత్ప్రవర్తన అలవర్చుకొని అవినీతి రహిత సమాజానికి తోడ్పాటు అందించాలన్నారు. మన సత్ప్రవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. అవినీతి వల్లే ప్రపంచంలో మన దేశాన్ని అత్యుత్తమ కేంద్రంగా ఎందుకు చూపించలేకపోయామో మనకు మనమే ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యం రకరకాలుగా గ్రౌండింగ్ చేయడం వల్ల ప్రభుత్వానికి కేజీకి 40 రూపాయలు ఖర్చవుతుందని, ఈ బియ్యాన్ని సక్రమంగా వినియోగించుకోకుండా తక్కువ రేటుకు విక్రయించడం లాంటి వ్యత్యాసాలకు స్వస్తి పలికి సరి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉదహరించారు. అలాగే నకిలీ విత్తనాలు, రసాయనిక ఎరువులతో రైతులు రైతులనే మోసం చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలతో సంబంధం లేకుండా అవినీతిని ప్రోత్సహిస్తూ పనులు చేయించుకునే పరిస్థితి నెల కొనిందన్నారు. ప్రతి సంస్థలో విజిలెన్స్ విభాగం ఉన్నప్పటికీ మన దృక్పథం మార్చుకోనంతవరకు అవినీతి కొనసాగుతూనే ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన గురించి విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించుకోవడం దురదృష్టకరమన్నారు. అవినీతిపై భారత ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ తెలిసి తెలిసి తప్పులు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, అగ్నిమాపక అధికారి , డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమణ, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొని అవినీతి నియంత్రణపై తమ అభిప్రాయాలను వెళ్ళబుచ్చారు. అంతకుముందు విజిలెన్స్ ఇన్చార్జి డిఎస్పి కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవినీతి నియంత్రణపై అధికారులలో అవగాహన కల్పించారు.

అవుకులోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ.

బనగానపల్లి, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ :: అవుకులోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. రూ. 60 లక్షల అంచనా వ్యయంతో అవుకు గ్రామంలోని ఎస్సీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సీసీ రోడ్ల పనులను రెండు దశల్లో ప్రారంభించాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమైన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇంకా ఏదైనా అపరిష్కృత సమస్యలు ఉంటే, వాటిని తన దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

రూ..11.16 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లకు మరమ్మతులు

రెండు,మూడు రోజుల్లో పనులు మొదలు కావాలి.

డిసెంబరు నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి కావాలి.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, అక్టోబరు 30 , రిపబ్లిక్ న్యూస్ ::

జిల్లాలో 412 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.11.16 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు రెండు,మూడు రోజుల్లోపు మొదలు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణంపై సంబంధిత శాఖ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు చివరి నాటికి మరమ్మతు పనులను పూర్తి చేసి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు...రోడ్లపై గుంతలు ఉండడం వల్ల కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ అంశానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన రోడ్లపై గుంతలు పూడ్చే పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రధానంగా కోడుమూరు నుండి ఎమ్మిగనూరు వరకు ఉన్న రహదారిని టాప్ ప్రయారిటీ గా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు...15 రోజుల తర్వాత రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనుల వారీగా పురోగతిపై సమీక్షిస్తామని, అప్పటికి కచ్చితంగా పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వర్షాల వల్ల 260.57 కి.మీ పొడవునా దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తుల కోసం మరో రూ. 5.22 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు త్వరలో మంజూరు అవుతాయని, ఈ రోడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే 14 రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ క్రింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ సురేష్ బాబు, డిఈలు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఎఆర్ ఎస్సై జి.వి సుబ్బారెడ్డిని సన్మానించిన ..

జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్.

కర్నూలు క్రైం, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ : సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు. ఆర్మ్డు రిజర్వుడు హెడ్ క్వార్టర్ లో పని చేస్తున్న ఎఆర్ ఎస్సై జి. వి సుబ్బారెడ్డి బుధవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆయనను శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంతో సంతోషంగా గడపాలని, పదవివిరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ ఐ నారాయణ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

అవుకు మండలం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

నంద్యాల జిల్లా
జిల్లా. ఆంధ్రప్రదేశ్
తేది : 30.10.2024

బనగానపల్లె, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ ::

ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి, ప్రభుత్వ అందిస్తోన్న సేవలు ప్రజలకు త్వరితగతిన చేరవేయడంతో పాటు, వారి నుంచి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు.. బుధవారం బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యి, స్థానిక చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు అర్ధాంతరంగా నిలిచిపోతే, వాటిని తక్షణమే పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం మాదిరిగా కక్షపూరిత పాలన ఈ ప్రభుత్వంలో ఉండదని, అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని మండలంలోని ప్రజాప్రతినిధులకు మంత్రి సూచించారు. అదే సమయంలో అవుకు గ్రామంలోని ప్రజలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురాగా, వాటిపై స్పందించిన మంత్రి అక్కడిక్కడే ఎమ్మార్వో, ఎంపీడీవోలతో మాట్లాడి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అవుకు గ్రామ ప్రజలు సైతం హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవోలతో పాటు ఆరోగ్య, వ్యవసాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బీ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయితీ రాజ్ శాఖ, ఉపాధి హామీ తదితరుల శాఖల అధికారులు హాజరయ్యారు.

అవుకు ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

బనగానపల్లె, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ ::

అవుకు ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ప్రభుత్వాస్పత్రికి వైద్యసాయం కోసం వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వైద్యులకు సూచించారు. బుధవారం బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని మంత్రి సందర్శించారు. అనంతరం అక్కడ రోగుల వార్డులను పరిశీలించిన మంత్రి, వారికి ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలు గురించి ఆరా తీశారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు మరింత నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు గురించి వైద్యులతో చర్చించారు. ప్రభుత్వాస్పత్రిలో కొన్ని వైద్య పరికరాలు అందుబాటులో లేవని, వీటిని సమకూర్చడానికి దాదాపు రూ. 20 లక్షలు ఖర్చవుతోందని మంత్రి దృష్టికి వైద్యులు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి ఆస్పత్రిలో కావాల్సిన వైద్య పరికరాలు, కనీస అవసరాలపై ఒక అంచనా వేసి తన దృష్టికి తీసుకొస్తే, ఆయా పరికరాలను సమకూర్చడంతో పాటు, సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

జిల్లా మంత్రులు, కలెక్టర్, ఎంపీ, ప్రజాప్రతినిధులు.

ఆంధ్రప్రదేశ
0.10.2024

నంద్యాల, అక్టోబర్ 30, రిపబ్లిక్ న్యూస్ :: చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా... భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా... విజయానికి ప్రతీకగా ప్రజలందరూ సమైక్యంగా ఈనెల 31న గురువారం జరుపుకునే దీపావళి పండుగ జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు బుధవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు కూడ ప్రజలందరూ దీపావళి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరవత్తుల వెలుగులతో జిల్లాలో ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారతీయ పురాణాల ప్రకారం లోకకంటకుడైన నరకాసురుడనే రాక్షసుని సంహరించిన ఆనందంలో... దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగిస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

NAND AL DIST P

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com